## రైల్వే గేట్ ఐదు రోజుల పాటు మూసివేత




యాడికి, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

యాడికి మండలంలో చందనకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న రాయలచెరువు రైల్వే క్రాసింగ్ గేట్ నెం. 172 వద్ద అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. గేట్ పరిధిలోని రోడ్డు మరియు రైల్వే ట్రాక్ మరమ్మత్తులు నేటి నుండి మార్చి 3వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కారణంగా ఐదు రోజుల పాటు గేట్ వద్ద రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు రైల్వే కార్యాలయం ప్రకటించింది. వాహనదారులు ఈ ఐదు రోజులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. మరమ్మత్తు పనులు నిరవధికంగా, సకాలంలో పూర్తయ్యేలా ప్రజలు సహకరించాలని యాడికి తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## డి-పట్టా భూముల పట్టాదారులకు ముందస్తు నోటీసులు



యాడికి, ఫిబ్రవరి 26 ( అనంత ప్రభ )

యాడికి మండలంలోని కమలపాడు, కుందనకోట, చింతలాయపల్లె గ్రామాల్లో ప్రతిపాదిత పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ అమలుకు సంబంధించి 238 ఎకరాల డి పట్టా భూములు గల పట్టాదారులకు అధికారులు ముందస్తు నోటీసులు జారీ చేశారు. ఈ భూములపై విచారణ నిర్వహించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గురువారం కుందనకోట, చింతలాయపల్లె, కమలపాడు గ్రామాలకు చెందిన పట్టాదారులు యాడికి తహసీల్దార్ కార్యాలయంలో హాజరై తమ వద్ద ఉన్న భూ రికార్డులను అధికారులకు సమర్పించారు. రికార్డుల పరిశీలన అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్ట్ కారణంగా తమ భూములు కోల్పోవడం జరుగుతుందని, కావున తగిన న్యాయం చేయాలని సంబంధిత గ్రామాల ప్రజలు తహసీల్దార్ ని కోరారు

## సింహ వాహనంపై శ్రీ చెన్నకేశవ స్వామి



యాడికి, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి భక్తులకు సింహ వాహనంపై దర్శనమిచ్చారు. వేకువజామువనే స్వామివారికి ఆలయ అర్చకులు భక్తులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సింహ వాహనంపై స్వామివారిని అలంకరించి పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

భక్తుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యాడికి సిఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.


## నేడు రైతు సేవ కేంద్రంలో యూరియా పంపిణీ



యాడికి, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ )

యాడికి మండలములోని రైతులకు యాడికిలోని సంత మార్కెట్‌లో వున్న రైతు సేవ కేంద్రంలో యూరియా పంపిణి చేయనున్నట్లు యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. బోర్ల కింద పంటలు వేసిన రైతులందరూ తమ ఆధార్ కార్డు, పాస్ పుస్తకం మరియు బోరు కరెంట్ బిల్లు తీసుకొని రావాలని సూచించారు. రైతు సేవ కేంద్రంలో వేలిముద్రలు నమోదు చేసి యూరియా తీసుకోవాల్సిందిగా గ్రామ వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అవసరమైన యూరియాను సకాలంలో పొందాలని మహబూబ్ బాష తెలిపారు

## ఊరుకుందా ఈరన్న స్వామి దేవాలయానికి కొత్త చైర్మన్‌కు ఘన సన్మానం



కౌతాళం మండలం, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

ఊరుకుందా ఈరన్న స్వామి దేవాలయానికి ప్రభుత్వం చైర్మన్‌గా నియమించిన శ్రీ టి.జి. పాండురంగయ్య సెట్టిని వారి స్వగృహంలో శుభాకాంక్షలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్. మారుతీరావు, కె.జి. ఈరన్న, ఎస్. ఈరన్న, ఆర్. గోవిందరావు కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పాండురంగయ్య సెట్టి సమర్థవంతంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పాండురంగయ్య సెట్టి మాట్లాడుతూ, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సంకల్పంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాల్లో ఉత్సాహంగా రాతి గుండు పోటీలు





యాడికి,ఫిబ్రవరి 26(అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రాతిగుండు పోటీలు ఘనంగా నిర్వహించారు. జెసి ఫ్యామిలీ, గ్రామ పెద్దలు మరియు భక్తాదుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో గోసానిపల్లి అర్జున్ విజేతగా నిలిచారు. మొదటి బహుమతిగా రూ. 10,000 నగదును టీడీపీ నాయకులు దేరంగుల నాగ శేఖర్, మధురాజు సంయుక్తంగా అందజేశారు. రెండవ స్థానంలో నిలిచిన బళ్లారి జిల్లా కప్పగల్లు గ్రామానికి చెందిన కర్ణకు రూ. 6,000 నగదు బహుమతిని విశ్వనాథ్ అందించారు. మూడో స్థానంలో నిలిచిన చిన్న మల్కాపురం రాఘవకు టీడీపీ నాయకులు నంద్యాల రంగస్వామి రూ. 4,000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులు అందించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు, మెమెంటోలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు గరిడి శివన్న, గుండా నారాయణస్వామి, జనసేన మండల కన్వీనర్ సునీల్, టీడీపీ మండల కార్యదర్శి దాసరి రామచంద్ర, వెంకటస్వామి, పూల తోట రవి, యల్లపు రమణ, జనసేన కార్యదర్శులు మధు ఆచారి, నాగ భూషణం, పప్పు వెంకటేష్, శివ కోటి, రుద్ర తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఆసక్తిగా వీక్షించారు

## అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ వెంకటాద్రి స్వాముల పట్టాభిషేకం



మంత్రాలయం, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

కడప జిల్లా మైదుకూరు తాలూకా కంది మల్లయ్య పల్లెలో ఉన్న శ్రీ బ్రహ్మంగారి మఠంలో సజీవ సమాధి నిష్ఠ వహించిన మహా పుణ్యక్షేత్రమైన శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల సన్నిధిలో 12వ పీఠాధిపతిగా శ్రీ శ్రీ వెంకటాద్రి స్వాముల పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. విశ్వావసు నామ సంవత్సరంలో పాల్గొన మాసం శుక్లపక్షం గురువారం దశమి తిథి సందర్భంగా శాస్త్రోక్త పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా స్వాముల వారికి సువర్ణ కిరీటం, సువర్ణ కంకణం సమర్పించి, పూర్ణకుంభ స్వాగతంతో పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు. అశేష జనవాహిని మధ్య జరిగిన ఈ మహోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

పట్టాభిషేక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర తొలి సభాపతి మరియు టీఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ రాష్ట్ర ఏసీపీ కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

అలాగే పెద్ద కడుబూరు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ఆలయ పూజారులు, ఎమ్మిగనూరు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, వివిధ ప్రాంతాల పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు విశేషంగా పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

## మోడల్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ



ఆదోని, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

ఎస్ ఎఫ్ ఐ , యు టి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు గురువారం పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ లో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఇటీవల జరిగిన మోడల్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమానికి బాలాజీ జోతిర్మయ్ కళాశాల కరస్పాండెంట్ మురళీ బాబు, సాష ఆసుపత్రి నర్సింగ్ హోమ్ డాక్టర్ కిరణ్ కుమార్, యు టి ఎఫ్ జిల్లా కమిటీ నాయకులు సునీల్ రాజ్, పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం సుధాకర్, మాజీ డి వై ఎఫ్ ఐ నాయకులు లక్ష్మన్న, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సంయుక్త, పట్టణ కార్యదర్శి శశిధర్ తదితరులు హాజరై టౌన్ ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత ఉన్నత విద్యకు తొలి మెట్టు వంటిదని, ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షలు రాస్తే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయగలరని తెలిపారు. మోడల్ పరీక్షలు పబ్లిక్ పరీక్షలకు ఎంతో ఉపయోగకరమని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. పబ్లిక్ పరీక్షల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో సమయాన్ని సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

అలాగే పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రశ్నాపత్రం నిర్వహణ విధానం, సమయపాలన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం చివరలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి వారి విజయాలను కొనియాడారు

## ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 20 26 క్రీడల్లో అద్భుతంగా రాణించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.




పుట్టపర్తి, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 క్రీడల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అత్యంత అద్భుతంగా రాణించారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో మూడు రోజులుగా జరుగుతున్న ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ లో గురువారం నిర్వహించిన జావిలిన్ త్రో క్రీడలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మిగతా సహచర మహిళా ప్రజా ప్రతినిధుల కంటే అధిక దూరానికి విసిరి ప్రథమ స్థానంలో నిలిచారు. మ్యూజికల్ చైర్ లో ఉత్కంఠంగా సాగిన ఈ పోటీలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి విన్నర్ గా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రన్నర్ గా నిలిచారు.

టెన్నికాయిట్ క్రీడలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శ్రావణి మధ్య పోటీ ఆసక్తికరంగా సాగింది. ఈ పోటీలో బండారు శ్రావణి విన్నర్ గా నిలిచారు.

టెన్నిస్ లో డబుల్స్ లో.. సింగనమల ఎమ్మెల్యే శ్రావణి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఒక టీమ్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, సూళ్లూరు పేట ఎమ్మెల్యే విజయశ్రీ ప్రత్యర్థి జట్టుగా ఆడారు. ఈ పోటీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బండారి శ్రావణి జట్టు గెలుపొందింది.

టికిల్ బాల్ క్రీడలో...

ఎమ్మెల్యే సిందూర రెడ్డి ,బండారు శ్రావణి మరియు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,విజయశ్రీ లతో కలిసి పోటీ ఆసక్తికరంగా సాగింది. ఈ పోటీలో బండారు శ్రావణి , పల్లె సిందూరారెడ్డి లు గెలుపొందారు. ఈ శాసనసభ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా అత్యంత ప్రతిభను కనబరుస్తూ వివిధ క్రీడల్లో అద్భుతంగా రాణించి ప్రథమ స్థానంలో నిలిచారు. క్రీడల్లో రాణిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని సహచర మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు సహచర జట్టు సభ్యులు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు

## అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించిన టీడీపీ పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప వాల్మీకి



ఆదోని, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

ఆదోని బావాజీ పేటలోని అంగన్వాడీ సెంటర్--2ను గురువారం టీడీపీ పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప వాల్మీకి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న పౌష్టికాహారం, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సమృద్ధిగా అందుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయాల మేరకు సరుకులను సక్రమంగా, సమయానికి పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు కేంద్ర పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

కేంద్రంలో అందిస్తున్న సేవలు మరింత మెరుగుపడేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఉరవకొండ గవిమఠంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా --- డా. హరిప్రసాద్ యాదవ్ ప్రత్యేక పూజలు



గుంతకల్, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలో ప్రసిద్ధి చెందిన గవిమఠం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ గారు గవిమఠాన్ని సందర్శించారు.

ఆయన శ్రీ గవి సిద్ధేశ్వర స్వామి, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మరియు గవిమఠం మొదటి పీఠాధిపతి కరిబసవ రాజేంద్ర మహాస్వామి జీవ సమాధిని భక్తి భావంతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు వేదమంత్రాల నడుమ ఆశీర్వాదాలు అందజేశారు.

## కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో ప్రజా సమస్యలపై ఫయాజ్ అహ్మద్ గళమెత్తారు



ఆదోని, ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

ఈరోజు జరిగిన కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ మా ప్రాంతంలోని ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

జనవరి నెలలో మైనార్టీ కాలనీ ప్రాంతంలో రూ. 21.60 లక్షల వ్యయంతో భూమిపూజ చేసిన పనులు ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భూమిపూజ అనంతరం వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించాల్సి ఉండగా, అనవసర ఆలస్యం ఎందుకు జరుగుతుందో చైర్మన్ మరియు కమిషనర్‌ను ప్రశ్నించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి , ఫిబ్రవరి 26 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని భూమిరెడ్డి మధుసూదన్ రెడ్డి (కోడూరు మధు ) ఏకైక పుత్రిక వివాహ ఆహ్వానం మేరకు హాజరై బొజ్జయ్య కళ్యాణ మండపంలో నూతన వధూవరులు ప్రవల్లిక, నాగ వెంకట సాయి మహేంద్ర ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్స్ సెక్రటరీ మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి

